ఆనందభైరవి రాగము 20 -వ మేళకర్త జన్యము చాపుతాళము

ప. మరి వేరెగతి యెవరమ్మ మహిలో బ్రోచుటకు ॥మ

అ. శరణాగత రక్షకి నీ వే యని
సదా నమ్మితి నమ్మితి మీనాక్షి॥

చ. మధురాపుర నిలయ వాణీరమాసేవిత పదకముల
మధుకై ట భ భంజని కాత్యాయని మరాళగమన
నిగమాంతవాసిని ॥మ

చ॥ వరమిచ్చి తీవరమే బ్రోవు శివ
అంబ యిది నీకు బరువా
నెఱదాతవు నీవుగదా శంకరి
సరోజభవాది సురేంద్రపూజిత ॥మ

చ॥ శుకశ్యామల ఘన శ్యామకృష్ణుని సోదరి కౌమారి
అకళంక కళాధరి బింబాధరి
అపార కృపానిధి నీవే రక్షింప ॥మ

సర్వసాహిత్యము - పాదయుగము మదిలోదలచి కోరితి
వినుము మదగజగమన పరులను తింపక నే
వర మొసగు సతతము నిను మది మరవక నే
మదనరిపుసతి నిను మృదయములో
గతియని దలచి స్తుతిసలిపితే
ముదముతో ఫలమొసగుటకు ధరలో
నతావన కుతూహల నీవెగ ॥మ